# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 09 జులై, 2024 | పేజీలు : 6


## గువ్వ మచ్చయ్య ఆశయసాధనకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్:** గువ్వ మచ్చయ్య ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పిలుపు నిచ్చారు. ఆయన సోమవారం వర్టూర్‌లో గువ్వ మచ్చయ్య 5వ వర్ధంతి సందర్భంగామండలకార్యదర్శిగాదగానిమాణిక్యంతోకలిసి మచ్చయ్య స్తూపానికి నివాళులర్పించారు. సిపిఐ నాయకులు సూదగాని వెంకన్న అధ్యక్షతన కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడారు. గువ్వ మచ్చయ్య బాల్యం నుండి కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలక పాత్ర వహిస్తూ నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోరకు జరిగిన పోరాటంలో ముందున్నాడని, యాదగిరిగుట్ట మండల పార్టీ కార్యవర్గ సభ్యునిగా ఎదిగి మోటకొండూర్ సమస్యలను పరిష్కరించారన్నారు. సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, మండల కౌన్సిల్ సభ్యులు గువ్వ వెంకన్న, కర్ర సిద్ధులు, పల్లె శీను, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు బీరకాయల మధు, జివిలికపల్లి పాండు, గువ్వ సిద్దులు, జ్ఞానేశ్వర్, మహిళా సంఘం నాయకురాలు గువ్వ పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా పెట్టాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వీటిని అరికట్టేందుకు అధికారులు పటిష్టమైన నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎన్ కోర్డ్ జిల్లా స్థాయి సమావేశంలో అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సరిహద్దు రాష్ట్రాల నుండి మత్తు పదార్థాలు రవాణ కాకుండా అని చెక్ పోస్టుల వద్ద పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమ రవాణాను అరికట్టాలని ఆదేశించారు. పోలీస్, ఎక్సైజ్, అటవి శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీంతో కలిగే నష్టాలపై యువతకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఇఓ అప్పారావు, ఆర్‌డిఓ మధుసూదన్ రాజు, డిపిఓ సురేష్ కుమార్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి కోటాచలం, డిడబ్ల్యూఓ వెంకటరమణ, ఆర్డీఓలు వేణుమాధవ్, సూర్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి కోమటిరెడ్డి ప్రజా దర్బార్‌లో..

## ఇళ్లు, పెన్షన్ల కోసం వెల్లువెత్తిన వినతులు



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్ :** బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన నచ్చక కాంగ్రెస్ పాలన తెచ్చుకున్న ప్రజలు కాంగ్రెస్ ప్రజాపాలనపై ఇందిరమ్మ ప్రభుత్వంలో తమ సమస్యల పరిష్కారంపై భారీ ఆశలే పెట్టుకున్నారని రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన నియోజవర్గం ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి పట్టణంతో పాటు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. తమ సమస్యల పరిష్కారం ఆశిస్తూ బారులు తీరిన ప్రజలు ఓపిగ్గా నిరీక్షించి మంత్రికి తమ సమస్యలపై వినతులు అందించారు. వారి వినతులను స్వీకరించిన మంత్రి అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే అందరి సమస్యలపై అధికారులతో మాట్లాడటం మాత్రం కుదరలేదు. పిఏలకు, కింది స్థాయి నాయకులకు కొంత ఆ బాధ్యతను మంత్రి అప్పగించారు.చాలా మంది ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్‌లు, భూసమస్యలు, కుటుంబ వివాదాలు వంటి సమస్యల పరిష్కారం కోరుతూ మంత్రిని కలిశారు.

## కళాకృతుల పనితీరు భేష్!



వివరాలు లోపల..



## ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఆధునిక హంగులు

**ప్రజాపక్షం/ యాదాద్రి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తూనట్లు శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని బాగాయత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగె, సినీ నటి, టీచ్ ఫర్ ఛేంజ్ సంస్థ ఫౌండర్ మంచు లక్ష్మిలతో కలిసి స్మార్ట్ క్లాస్ రూము ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఒక్క రోజే టీచ్ ఫర్ ఛేంజ్, క్లౌడ్ 4C స్వచ్ఛంద సంస్థలు కలిసి 33 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్‌క్లాస్‌రూములు ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. జిల్లాలో మరో వంద స్మార్ల్ క్లాస్ రూముల ఏర్పాటుకు ముందుకు వచ్చినందుకు, బగాయత్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుచేస్తామన్నందుకు సంతోషంగా వుందన్నారు. కలెక్టరు హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ టీచ్ ఫర్ ఛేంజ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా దాదాపు 90పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూముల ఏర్పాటుతో పిల్లల భవిష్యత్ కోసం డిజిటల్ విద్య అందిస్తున్నారని చెప్పారు. సినీ నటి, టీచ్ ఫర్ ఛేంజ్ ఫౌండర్ మంచు లక్ష్మి మాట్లాడుతూజిల్లాలో ఈ రోజు 33 స్మార్ల్‌క్లాస్‌రూములు ప్రారంభించుకుంటున్నామని, బేస్ లైన్, ఎండ్ లైన్, మిడ్ లైన్ పద్ధతిలో డిజిటల్ బోధనజరుగుతుందని,స్మార్ట్‌క్లాస్‌రూములోస్మార్ల్‌టివి,పెయింటింగ్ వర్క్స్,లోలైన్‌టేబుల్స్,ఆడియోవిజవల్‌కరికులమ్‌అందిస్తామని, ఉపాధ్యాయులకు శిక్షణ కూడా అందిస్తున్నామని తెలిపారు. యాదగిరిగుట్టలో సంస్కృత వేద పాఠశాల భవన నిర్మాణానికి సహకారం అందిస్తామని తెలిపారు. భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, స్వచ్ఛంద సంస్థ సిఇఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ,జిల్లావిద్యాశాఖఅధికారి కె.నారాయణరెడ్డి, మండల ఎడ్యుకేషన్ అధికారి నాగవర్ధనరెడ్డి ఉన్నారు.



## సమయపాలన తప్పనిసరి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఉద్యోగులు తప్పకుండా సమయపాలన పాటించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. ఉద్యోగులు సమయ పాలన పాటించనట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మంగళవారం నుంచి కార్యాలయంలో బయోమెట్రిక్ విధానం అమలులో ఉంటున్నందున సిబ్బంది సకాలంలో హాజరు కావాలని, డ్రెస్ కోడ్ పాటించి కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల స్నేహపూర్వకంగా మెలిగి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ యూసుఫ్, సిబ్బంది ఉన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని అవంతీపురం మార్కెట్‌యార్డును ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆకస్మికంగా సందర్శించగా అక్కడ ఉద్యోగులు ఎవరూ లేకపోవడంతో వెంటనే మార్కెట్ సెక్రటరీకి ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్‌యార్డులో పనిచేసే ఉద్యోగుల లిస్ట్, రిజిస్టర్, మార్కెట్‌యార్డు పూర్తి వివరాలతో తన క్యాంప్ కార్యాలయానికి రావాలని ఆదేశించారు.

# రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే



**ప్రజాపక్షం/మర్రిగూడ:**రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడం యావత్ రైతాంగాన్ని మోసం చేయడమేనని బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు అంబాల రమేష్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో కి కట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద ఖరీఫ్ రబీ కలుపుకొని 15 వేల రూపాయలు ఆర్థిక తోడుపాటును అందించాలని కోరుతూ మర్రిగూడ మండల తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రూపాయలు వ్యవసాయ రుణాన్ని బేషరత్తుగా మాఫీ చేయాలని, కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ఈ ప్రభుత్వం చెప్పిన విధంగా సమాచారానికి 15000 రూపాయలు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. వ్యవసాయ కూలీలను రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన హామీని సంవత్సరానికి 12 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని, తెలంగాణలో ప్రధానమంత్రి పంటల భీమ యోజనను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసినవారిలో యాస అమరేందర్ రెడ్డి, రాజేందర్ నాయక్ , యాస అశోక్ రెడ్డి , కేసరి రవీందర్ రెడ్డి, వేనేపల్లి శ్రీనివాసరావు తదితరులున్నారు.

## విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మారిన చట్టాలపై పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులకు సోమవారం షీటీం ఎస్ఐ సబిత అవగాహన కల్పించారు. ప్రస్తుతం మారిన చట్టాలను ఉల్లంఘిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మైనర్లు తప్పు చేస్తే మైనర్లతోపాటు వారి తల్లిదండ్రులకు కూడా శిక్ష తప్పదన్నారు. ఆడపిల్లలను వేధించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి.సుజయ్‌కుమార్, డైరెక్టర్ జిన్సిజయ రాజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దళిత ఎస్ఐ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలనిత కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరశురాములు అన్నారు. సోమవారం పట్టణంలో నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. దళితుడైన అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఉన్నతాధికారుల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకొని మృతిచెందాడని వెంటనే ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తనపై వేధింపులు జరుగుతున్నాయని ఉన్నతాధికారులకు శ్రీనివాస్ ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. పోలీసుశాఖలో జరుగుతున్న కుల వివక్ష వేధింపులను ప్రక్షాళన చేయాలన్నారు. కార్యక్రమంలో కోడిరెక్క మల్లయ్య, రాదికా, దైద దేవయ్య, బొంగరాల వెంకటయ్య, రవి, సైదులు, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొదల్లోకి దూసుకెళ్లిన ప్రైవేట్ బస్సు

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** మండలంలోని గ్రామ సమీపంలో హైద్రాబాద్ నుండి విజయవాడకు వెళ్తున్న బస్సు డ్రైవర్‌కు ఫిడ్స్ రావడంతో బస్సు ఒక్కసారిగా 65నెంబర్ జాతీయ రహదారి పక్కనుదిగి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో బస్సులో సుమారు 10 మంది ప్రయాణికులు ఉండగా వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న సూర్యాపేట రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన ప్రయాణికులను సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు.

## లక్ష్మణ్‌కు అవార్డు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఎంఆర్‌పిఎస్ తెలంగాణ జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ మాదిగ ఉద్యమ వీరుల అవార్డును అందుకున్నారు. ఆదివారం హైద్రాబాద్‌లోని రవంద్రభారతిలో నిర్వహించిన మాదిగ దండోరా 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్‌సి ఎబిసిడి వర్గీకరణలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఎంఆర్‌పిఎస్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ చేతులమీదుగా ఈ అవార్డును తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్‌సి ఎబిసిడి వర్గీకరణ సాధించే వరకు ఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ సారధ్యంలో పోరాటాలను నిర్వహిస్తామని చెప్పారు. లక్ష్మణ్‌కు అవార్డు రావడం పట్ల ఎంఆర్‌పిఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని ఏడో వార్డులో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ యూత్ పట్టణ అధ్యక్షులు కాసుల భాస్కర్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలోని ఏడో మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌కి సందర్భంగా మాట్లాడుతూ మోరీలు నుండి దుర్వాసన వస్తున్నాయని నల్లల ద్వారా ఇండ్లలోకి వస్తున్న నీరు ఎర్రగా ఉండి చెత్త కుడి సంపు లాగా వస్తున్నాయని తెలిపారు. వీటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొగిలి పాక కృష్ణ, కోనసాని వెంకటేష్, చింతల చింటూ, సురేష్, చిన్న, శంకర్, యాదమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం వద్ద సర్వీస్ రోడ్ కోసం వినతి



**ప్రజాపక్షం/భువనగిరి:** హైవే ప్రక్కన కేంద్రీయ విద్యాలయం వద్ద సర్వీస్ రోడ్ ఏర్పాటు చెయ్యాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. సోమవారం భువనగిరిలో బాగాయత్ స్కూల్ వద్ద కలెక్టర్‌కి, భువనగిరి ఎంఎల్‌ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డికి పోతనక్ ప్రమోద్ కుమార్, పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైవే ప్రక్కన గల కేంద్రీయ విద్యాలయం వద్ద నిరంతరం వాహనాలరద్దీ అతివేగం కారణంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తీవ్ర స్థాయిలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందన్నారు. హైదరాబాద్ రూట్ నుండి వరంగల్ రూట్ నుండి వచ్చే వారికి హైవే పై ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు వీలుగా స్కూల్ వద్ద సర్వీస్ రోడ్ ఏర్పాటు చెయ్యాలని కోరారు. తదనుగుణంగా తగినచర్యలు చేపట్టాలని కోరుతూ, ట్రాఫిక్ మరియు రోడ్లు భవనాల శాఖ సిబ్బందితో మాట్లాడి తప్పకుండ వెంటనే ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి మజార్, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఏదుమేకల మహేష్ కుమార్ యాదవ్, సర్పంగ చందు, భువనగిరి సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, పేరెంట్స్ కమిటీ మెంబెర్ శంకర్, కృష్ణ రెడ్డి, చల్లగుర్గుల రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులపై దాడులను అరికట్టండి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:**అనుభవ గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు భువనగిరిలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కాలిశారు. మా గ్రామీణ వైద్యుల మీద జరుగుచున్న దాడులను ఆపి మా సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. మాకు గత వైఎస్ ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2009వ సంవత్సరం మా యొక్క సమస్యను గుర్తించి పారామెడికల్ బోర్డు నందు మాకు ఒక వెయ్యి గంటల శిక్షణ కూడా ఇచ్చినారు. కావున మాకు ఎలాంటి పరీక్ష లేదు సర్టిఫికెట్ ఇవ్వ లేదు పైగా మేము చాలా సంవత్సరముల నుండి ప్రతి గ్రామములో జీవనోపాధిగా అనుభవంతో స్థాయికి మించకుండా వైద్యము చేస్తున్నామని చెప్పారు. జీవనోపాధి లేదు కావున ఇదే వృత్తిని నమ్ముకుని బ్రతుకుచున్నాం, దయచేసి ఈ ప్రభుత్వం ఎలక్షన్ మినీ ఫెస్టోలో పెట్టిన విధముగా మమ్ములను గుర్తించి సర్టిఫికెట్ ఇప్పించలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు కొండ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ మృతికి కారకులను శిక్షించాలి



**ప్రజాపక్షం/ సూర్యాపేట ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారకులైన సఐ, కానిస్టేబుల్‌ను ఉద్యోగాల నుండి తొలగించి కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్, మాలమహానాడు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో పని చేసే దళిత అధికారులను కులం పేరుతో వేధిస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎస్ఐ శ్రీనివాస్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హస్సేన్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నాగేందర్ నాయక్, సమతా సైనిక్ దళ్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరి ఎలిజాల సురేష్, పిండిగ అశోక్, అఖిల్, నర్సయ్య, వెంకన్న, కళ్యాణ్, దయానంద్, సతీష్ పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం బార్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు,న్యాయవాది కృష్ణప్రసాద్ పట్ల కొందరు పోలీసులు ప్రవర్తించిన తీరును నిరసిస్తూ హుజూర్‌నగర్ న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్‌లకు వినతిపత్రాలు అందచేశారు.వారు మాట్లాడుతూ న్యాయవాది పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకుని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, కాల్వ శ్రీనివాసరావు, చెనగాని యాదగిరి, వట్టికూటి అంజయ్య, కుక్కడపు సైదులు, నగేష్‌రాథోడ్, సైదాహుస్సేన్, పసుపులేటి వీరు,విశ్వనాథం,గోపినాథ్, సురేష్‌నాయక్, వెంకటేష్‌నాయక్, వెంకట్‌రెడ్డి, రామలక్ష్మారెడ్డి,యాదగిరి, నాగార్జున,శంకర్ నాయక్, మహేష్‌నాయక్, శ్రీనునాయక్, నాగేశ్వరరావు, రమణారెడ్డి, సంధ్య తదితరులు ఉన్నారు.

## అన్యమతస్తులకు ఇవ్వొద్దు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణ శివారులోని రామస్వామిగుట్ట వద్ద గల దేవాలయ భూముల్లో అన్యమతస్థులైన క్రైస్తవులకు బరేల్ గ్రౌండ్ కేటాయించడాన్ని అడ్డుకోవాలని ఆర్డీవో శ్రీనివాసులకు సోమవారం భారతీయ జనతా పార్టీ, భజరంగదళ్,ఆర్ఎస్ఎస్,హిందూ ఆర్య సమాజ్ నాయకులు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ అంబళ్ల నరేష్ మాట్లాడుతూ దేవాలయ భూముల్లో అన్య మతస్థుల స్మశాన వాటికకు స్థలాన్ని ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఎటువంటి వివాదం లేకుండా క్రైస్తవులకు వేరే ప్రాంతంలో స్థలం కేటాయించాలని కోరారు. స్మశానవాటిక పనులను వెంటనే నిలిపివేయాలని ఈ విషయంపై న్యాయబద్ధమైన పోరాటం చేస్తామన్నారు.కార్యక్రమంలో నాయకులు కుందూరు కోటిరెడ్డి,సముద్రాల సంతోష్,కొండా హరీష్,గుండా గోపి,వరదామయ్య,రాంబాబు, చింతలపూడి ఉమామహేశ్వరరావు,బల్వన్‌సింగ్, రామారావు పాల్గొన్నారు.

# నిరంతరం నిరుపేదల సంక్షేమానికి కృషి



**ప్రజాపక్షం/మునుగోడు:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం మునుగోడు మండల కేంద్రంలో ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, మునుగోడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి,మాధగోని రాజేష్ గౌడ్, జక్కల శ్రీను,మాధగోని దేవలోకం, మేడి యాదయ్య, జంగిలి నాగరాజు,బండారు మల్లేష్, జిట్టగోని సైదులు కాటం వెంకన్న, బొల్లం మహేష్, దండు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండెం రాంమూర్తి, ఒరుగంటి సత్యనారాయణలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణతల్లి చౌరస్తాలో వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో చిరస్థాయిగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల రాంబాబు, పెద్దబోయిన అజయ్, వీరబోయిన గంగరాజు, కటికం వెంకటేశ్వర్లు, అక్కినపల్లి రాములు, బత్తుల జలేందర్, కటకం ఉప్పలయ్య, వేలమా యాకయ్య, ఎండి అబ్దుల్లా, సూరయ్య, మస్తాన్, రమేష్, రంజిత్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తెలుగు ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయులని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకున్న మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మునిసిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్, సీనియర్ నాయకులు ఎం.ఎ. ఖయ్యూం, మాదాని గోపాల్, చెరుకు లింగస్వామి, కృష్ణ, నరేష్, యాదయ్య, వెంకటేష్, మహేష్, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి:** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా భువనగిరి పట్టణం కిసాన్ నగర్‌లో వైయస్ఆర్ విగ్రహానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక పథకాలను, సేవా కార్యక్రమాలు చేసి ప్రజల గుండెలో నిలిచిన మహానేత వైయస్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామన్నపేట:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ఆర్ జయంతిని మండల కేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పలువురు మాట్లాడారు. ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరొద్దీన్, నాయకులు గోదాసు పృధ్వీరాజ్, ఆకవరపు మధుబాబు, రేహాన్, నాసర్, వెంకటేశ్, రాయిని రమేష్, సాల్వేరు లింగం, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్, రిజ్వాన్, శ్రీను, సంతోష్‌కుమార్, రవి, ఇనాయతుల బేగ్, లవణం సాయి, రవీందర్, మల్లేష్, అజార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని సోమవారం మండలంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు.

**ప్రజాపక్షం/బీబీనగర్ :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదినోత్సవ పురస్కరించుకొని సోమవారం గూడూరు టోల్ ప్లాజా వద్ద వైయస్ విగ్రహానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాలవేసి జన్మదిన వేడుకలు ప్రారంభించారు.



రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పేదల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి అని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలంతా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, పొట్లోల్ల శ్యామ్ గౌడ్, మండల పార్టీ



అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, చెరుకు అంచయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి సందిగారి బసవయ్య, మాజీ ఎంపీటీసీలు బండారు ఆగమయ్య గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాల



యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, చైర్మన్ రమేష్, సంపత్



రెడ్డి , వంగూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/(నల్లగొండ) తిప్పర్తి :** ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజలు మరువలేని మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ అని డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని సిలార్ మియా గూడెం లో ప్రధాన రహదారి పక్కన రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ ప్రమాణం చేసిన అనంతరము విద్యుత్తు బకాయిల రద్దు, ఉచిత విద్యుత్తు ఫైలు పైన సంతకం చేసి రైతు బంధువు అనిపించుకున్నాడని గుర్తు చేశారు. ఆయన హాయాంలోనే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన గొప్ప మనస్సున్న నాయకుడని ఆయన చేసిన సేవలు నేటికి చిరస్థాయిలో నిలిచిపోయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ పాదూరి శ్రీనివాసరెడ్డి, జగ్గీవన్, పల్లె ఎల్లయ్య, లొడంగి వెంకన్న, సుదర్శన్ రెడ్డి తదితరులు వనపర్తి శ్రీరాములు, బండి సంజీవ, సంకోజు కైలాసపతి, తదితరులు పాల్గొన్నారు.



## స్వయం ఉపాధి సద్వినియోగం



**ప్రజాపక్షం/ చౌటుప్పల్ :** మహిళ స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని 11, 12 వార్డుల్లో మదర్ ఎడ్యూకేషన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టైలరింగ్‌లో మంచి మేలుకువలు నేర్చుకోవాలని సూచించారు. టైలరింగ్ ద్వారా మహిళలు ఆర్థికంగా కుటుంబానికి సహాయపడుతారని తెలిపారు. కుటుంబ పోషణకు భారం కాకుండా తోడ్పాటు అందిస్తారని అన్నారు. ఉచితంగా టైలరింగ్ నేర్పించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేష్, మదర్ ఎడ్యుకేషనల్ చైర్మన్ బొజ్జ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలకు కృషి



**ప్రజాపక్షం/ చౌటుప్పల్ :** చౌటుప్పల్ మునిసిపాలిటీలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణం 13వార్డులోని వెంకటరమణ కాలనీ, 19వ వార్డులోని ఊరచెరువు కట్ట కింద సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం శంఖుస్థాపన చేశారు. వార్డుల్లోని సమస్యలను ప్రజలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మునిసిపాలిటీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రోల్ మోడల్‌గా రూపుదిద్దుతామని చెప్పారు. రాబోయో రోజుల్లో చౌటుప్పల్ అభివృద్ధికి చిరునామగా మారుతుందని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సుల్తాన్ రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునిసిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మా, కాలనివాసులు బాల రాజు, అనమోని గోవింద్, రవి, తాదూరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 200మందికి కంటి పరీక్షలు




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పరిధిలోగల రాయగిరి యూనిటీ ఫార్మసీ కళాశాలలో సోమవారం అగర్వాల్ ఐ క్లినిక్ భువనగిరి వారి ఆధ్వర్యంలో కళాశాలలోని సిబ్బందికి, విద్యార్థిని, విద్యార్థులకు సుమారుగా 200మందికి ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ అంపటి శ్రీనివాస్ మాట్లాడుతూ మా యొక్క కళాశాలలో కంటి వైద్య శిబిరం నిర్వహించిన అగర్వాల్ ఐ క్లినిక్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచితంగా కంటి అద్దాలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఎండి ఇస్మాయిల్, సాహితి, ప్రియాంక, దివ్య, రాజీవ్, హైమద్, నాగరాజు, అమర్నాథ్, అమూల్య, పారిజాత, అనిత, మౌనిక,శైలజ, ఏ ఓ సునీత తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతు భరోసా ఇవ్వండి

ప్రజాపక్షం/ఆలేరు : ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేసి రైతు భరోసాను వెంటనే మంజూరు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీర బోయిన రాజయ్య కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు నియోజకవర్గంలో పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇచ్చే బీమా పథకం అమలు చేయడం లేదు, ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఎరువులు విత్తనాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంద న్నారు. కల్తీ విత్తనాలు అరికట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేసి రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని, బోనస్ విధానం సల్లగుంట్లకే కాదు




అన్ని రకాల వడ్లకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నపురెడ్డి, రాఘవరెడ్డి, అంజయ్య, కొమురయ్య, గోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం..




ప్రజాపక్షం/ఆలేరు : ప్రజా ఉద్యమాలకు వేదికగా, ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం, ప్రజా పోరాటాలకు నిలయంగా ఆలేరు పట్టణంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంకు జూలై 8న శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనకు చిహ్నంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జెండాను జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజారి కుమార్, జిల్లా, డివిజన్ నాయకులు చిరబోయిన రాజయ్య, పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, పద్మ సుదర్శన్, ఇక్కిరి కుమార్, చిరబోయిన కొముురయ్య, వంగాల నరసింహారెడ్డి, కొమ్మిడి గోపాల్ రెడ్డి, తమ్ముడి అంజయ్య, కుండె బీరయ్య, ఆర్.ఉదయ్, కడకంచి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర కోశాధికారిగా మహేష్

ప్రజాపక్షం/ఆలేరు : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కోశాధికారిగా మామిడాల మహేష్ యాదాద్రి జిల్లా నుండి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతారని అన్నారు. నీట్ పరీక్షలను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వం యూనివర్సిటీలకు పర్మినెంట్ వీసీలను నియమించాలని పేర్కొన్నారు.

## వివేకానంద జీవిత సందేశం పుస్తకాలు పంపిణీ



ప్రజాపక్షం/ రామన్నపేట: మండలంలోని మునిపంపుల జడ్పీహైస్కూల్‌లోని విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత సందేశం పుస్తకాలను యజ్ఞ ఫౌండేషన్ సభ్యులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వివేకానందను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోని జీవితంలో ఉన్నత లక్ష్యానికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో పాలెం వెంకటేష్, యాట మహేందర్, హరినాద్, ఉదయ్‌కిరణ్, భూమిక, రాణాప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

ప్రజాపక్షం/ రామన్నపేట: ఒకరి కింద అసిస్టెంట్‌గా పనిచేయడం కంటే యువత స్వయం ఉపాదిపై దృష్టి సారించి యజమానిలా ఉండడం ఎంతో మేలని వివేకానంద హైస్కూల్ వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు అన్నారు. మండల కేంద్రంలో కైరంకొండ సంతోష్ దంపతులు ఏర్పాటు చేసిన బుక్ స్టేషనరీ, డైరీ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిమాట్లాడారు. గోదాసు పృధ్వీరాజ్, నందు, జమీరొద్దీన్, రామిణి రమేష్, జెల్లా వెంకటేశం, వనం భిక్షం, ఉట్కూరు నరసింహా, సాల్వేరు లింగం, మన్సూర్అలీ, ఆముద లక్ష్మణ్, లెంకల ప్రవీణ్, కోట సుధాకర్, ఎండి.నాసర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్సు సర్వీసులు ప్రారంభించాలి

ప్రజాపక్షం/భువనగిరిరూరల్:భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్టీసి అధికారులతో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ, పొచంపల్లి, బీబీనగర్, భువనగిరి మండలాల్లో పలు గ్రామాలకు (30 రూట్లకు) నూతన బస్సు సర్వీసులను ప్రారంభించాలని శాసనసభ్యులు కుంభం అనిల్



కుమార్ రెడ్డి తెలిపారు. వివిధ గ్రామాలకు ప్రస్తుతం వున్న సర్వీసులను పొడగించి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. భువనగిరి మీదుగా హైదరాబాద్ వైపు, వరంగల్ వైపు వెల్లు బస్సులను రాత్రి 7 గం.ల తరవాత బీబీనగర్ ఎయిమ్స్ వద్ద ఆపాలని, భువనగిరి బస్టాండుకు తప్పనిసరిగా రావాలని సూచించారు. అన్ని బస్సులు ఆగే విదంగా చూడాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో ఉప్పల్, సికింద్రబాద్, వంగిచర్ల, హయత్ నగర్, కంటోన్మెంట్, దిల్ సుక్ నగర్, నల్లగొండ, యాదగిరిగుట్ట డిపో మేనేజర్లు నల్లగొండ రిజనల్ మేనేజర్ పాల్గొన్నారు.

## అభయహస్తం హామీ అమలు కోసం డిమాండ్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ముదిరాజ్‌లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అభయహస్తం హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15 నుండి 20 వరకు రెవిన్యూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమం చేపట్టాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజలకు పిలుపునిచ్చారు.



తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక క్లాక్ టవర్ సెంటర్ వద్ద పోస్టర్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఆర్థికాభివృద్ధి కోసం ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వంప్రకటించినందునధన్యవాదాలు తెలిపారు. ముదిరాజ్‌ల జనాభా దామాషా ప్రకారం ప్రతి యేటా వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలని కోరారు. అదే విధంగా మత్స్యకారుల అభివృద్ధి కోసం మత్స్య అభివృద్ధి బోర్డు కార్పోరేషన్ ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించడంతో పాటు ముదిరాజ్‌ను చైర్మన్ లుగా నియమించాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు భద్రబోని యాదయ్య , శంకర్, బొల్ల వెంకట్, బొక్క శ్రీనివాస్,మెరుగు రామలింగయ్య,కోట్ల సునీత, వెంకటేశ్వర్లు,వనంవెంకన్న,శంకర్, జిల్లా యాదయ్య, తవిటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లాయిపల్లి, జూలూరు రోడ్డు పూర్తి చేయాలి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న పిల్లాయిపల్లి జూలూరు రోడ్డు మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ సోమవారం జూలూరు జంక్షన్ వద్ద గ్రామస్తులు అఖిలపక్షం నాయకులు ధర్నాకు దిగారు. ప్రజా ప్రతినిధులు అధికారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో ఆగ్రహించిన ఇరు గ్రామాల నాయకులు ప్రజలు నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డును దిబ్బందించారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కూడా రోడ్డు పనులు పూర్తి చేయకుండా మరమ్మత్తులు మధ్యలోనే వదిలేయడంతో వర్షాకాలం దాటికి గుంతలు పడి ప్రతిరోజు ప్రయాణికులు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో భాస్కర్ వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేపట్టి రోడ్డును త్వరలో పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. మాజీ సర్పంచులు మన్నె పద్మారెడ్డి, కాసుల బాలరాజ్, మక్బుల్, దాసరి దశరథ్ రెడ్డి, మన్నె రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, యాదిరెడ్డి విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## 'గాంధీజీ'లో విద్యార్థి నాయకుడి ఎన్నిక



ప్రజాపక్షం/చండూరు: విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని చండూరు ఎస్ఐ సురేష్ కుమార్ అన్నారు. చండూరులోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సోమవారం ఇన్వెస్టిచర్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఐ సురేష్ కుమార్ లు ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్నికలలో గెలుపొందిన విజేతలచే పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న విషయాలపై అవగాహనను పెంపొందించుకోవాలని తెలిపారు.విద్యార్థి దశలో ఎన్నికల పై అవగాహన ,పరిపాలన జ్ఞానం అందించడం పట్ల గాంధీజీ స్కూల్ యాజమాన్యంను , కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన విద్యార్థులను అభినందించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం , నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు బాగా ఉపయోగపడుతాయని ,విద్యార్థులలో నైతిక విలువలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ చెరుపల్లి రామయ్య, ఏ ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు



ప్రజాపక్షం/చండూరు:అక్రమార్కులతో కుమ్మకై చండూరు గ్రామ పంచాయితీ ఆదాయానికి గండి కొట్టిన ఇడికూడ గ్రామ పంచాయితీ కార్యదర్శి అంబటి సైదులుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో చండూరు పిఏసిఎస్ డైరెక్టర్ కట్ట బిక్షం అన్ని ఆధారాలను చూపుతూ ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయంపై సమగ్ర విచారణ చేయాలని పేర్కొన్నారు.

## ఎస్ఐ యాకన్నకు సన్మానం

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల స్థానిక ఎస్ఐ యాకన్న బదిలీపై వెళుతున్న సందర్భంగా సోమవారం ఆయనకు గుండాల బిఆర్ఎస్ నాయకులు గడ్డమీది మహేందర్ ఆధ్వర్యంలో ఎస్ఐ యాకన్నకు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో అట్ల రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల కళాకృతుల పనితీరు భేష్

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భూదాన్ పోచంపల్లి చేనేత ఇక్కత్ పట్టు చీరలు తయారు చేసే కార్మికుల కళాకృతుల పనితీరు అమోఘమని హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్ర హెచ్ఆర్డి నోడల్ అధికారి శ్రీనివాస్, ట్రైనీ ఐఏఎస్ ల బృందం ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ 2023 బ్యాచ్ బృందం ఓరియంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా ఉమా హారతి, అజ్మీర సంకేత్ కుమార్, గరిమా నారుల, అభిజ్ఞాన్ మాలవ్య, అజయ్ యాదవ్, మృణాల్ శ్రేష్ఠ,మనోజ్ 7గురు ఐఏఎస్‌లు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు నూతనంగా నియమించబడిన అసిస్టెంట్ కలెక్టర్స్ పట్టణంలో శ్రీ రామానంద తీర్థ గ్రామీణ విశ్వవిద్యాలయం, టై అండ్ డై అసోసియేషన్, టూరిజం పార్క్, చేనేత మ్యూజియం, టెక్స్టైల్ పార్క్, కళా పునర్వి చేనేత యూనిట్లను సందర్శించారు. ఈ సందర్భంగా యస్ఆర్టిలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కలిసి ఏఏ ఉపాధి రంగాలకు అవసరమైన శిక్షణను పొంది ఏ రంగాల్లో స్థిరపడి ఉపాధి పొందుతున్నారో వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాల నుండి అందే ప్రోత్సాహకాలను ఉపాధి శిక్షణకు అవసరమైన కంప్యూటర్లు వివిధ పనిముట్లు యంత్రాలను ల్యాబ్స్, మహిళలకు అందించే ఉపాధి శిక్షణ యూనిట్లను పరిశీలించారు. చేనేత వస్త్రాల తయారీ యూనిట్లను సందర్శించి ఇక్కత్ పట్టు చీరల తయారీ విధానాలలో వివిధ దశలను స్వయంగా పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికుల జీవన స్థితిగతులు వ్యాపారాలు మార్కెటింగ్ సదుపాయాల గురించి ప్రభుత్వ కొనుగోల్లు వంటి విషయాలను మాస్టర్ వీవర్స్‌ను అడిగి తెలుసుకున్నారు. టెక్స్టైల్ పార్క్ కార్మికులకు ఏ విధంగా ఉపాధిని కల్పించవచ్చు అనే విషయాలపై చేనేత నాయకుల ద్వారా సమాచారాన్ని తీసుకున్నారు. మండల ప్రత్యేక అధికారి విద్యాసాగర్, స్వామి రామానంద తీర్థ ఇంచార్జ్ డైరెక్టర్ లక్ష్మి, రీజనల్ ట్రైనింగ్ మేనేజర్ వెంకటేష్, ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, చేనేత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాన్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత



ప్రజాపక్షం /నార్కట్ పల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు మన కోసం మనం పరస్పర సహకారం అనే నినాదంతో ఏర్పాటు చేసుకున్న స్వాన్ సంస్థ సభ్యుడు కొత్తకొండ చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ,చంద్రశేఖర్‌కు భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు ఉన్నారు. ఆపదలో ఉన్న చంద్రశేఖర్ కుటుంబానికి సంస్థ తరఫున రూ.65 వేలు స్వాన్ వ్యవస్థాపకుడు సత్తిరెడ్డి ఆధ్వర్యంలో భార్య పల్లవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, లింగయ్య, నరసింహ, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నర్సింగ్, సైదులు, మహేష్, ఉదయ్, శేఖర్, మదన్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనం సందర్శించిన ఐఎఎస్ అధికారి



ప్రజాపక్షం/నందికొండ:ప్రపంచ పర్యాటక కేంద్ర మైనసాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సోమవారం 2023 బ్యాచ్ కు చెందిన 3 వ ర్యాంకర్ ట్రైనీ ఐఏఎస్ ఆఫీసర్ ఉమా హారతి బుద్ధవనాన్ని సందర్శించారు. వారికి డిప్యూటీ తహసిల్దారు శరత్ చంద్ర పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. తరువాత వారు బుద్ధ వనంలోని బుద్ధ చరిత వనం, స్థూప వనం, ధ్యాన వనాన్ని సందర్శించిన అనంతరం అక్కడ ఉన్న మహాస్తూపాన్ని, దాని అంతర్భాగంలోని ధ్యాన మందిరాన్ని వీక్షించారు.అక్కడ బౌద్ధ వారసత్వ థీమ్ పార్కును,స్తూపాన్ని శిల్పాలను, వాటి ప్రాముఖ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆతరువాత నాగార్జున కొండకు బయలుదేరి అక్కడ పురావస్తు శాఖ మ్యూజియాన్ని సందర్శించి అక్కడి బుద్ధుని విశేషాలు తెలుసుకున్నారు. వారి వెంట ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## విఆర్ఓ వ్యవస్థను పునరుద్ధరించాలి



ప్రజాపక్షం/నల్లగొండ : గ్రామ రెవెన్యూ వ్యవస్థను మళ్లీ ప్రవేశపెట్టి ఇతర శాఖలలో సర్దుబాటు చేసిన విఆర్ఓ లను తిరిగి రెవిన్యూ శాఖలో సర్దుబాటు చేయాలని తెలంగాణ రెవెన్యూ ఆఫీసర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం ఆయా పద్ధతిలో విఆర్ఓ వ్యవస్థను రద్దు చేసిందని ఆరోపించారు.విఆర్ఓలను రద్దు చేయడంతో గ్రామాలలో విపత్కర పరిస్థితులు ఏర్పడ్డాయని, గ్రామాలలో ఖరీదైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని, సంక్షేమ పథకాల అమలు అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 121 రద్దుచేసి ఇతర శాఖలలోకి బదిలీ అయిన విఆర్ఓలు అందరినీ రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని మంత్రిని కోరారు.దర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## ఆయా ప్రమోషన్ లిస్టు చూపించాలి



ప్రజాపక్షం/మునగాల: మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామం నందు అంగన్‌వాడీ సెంటర్ 3 నందు గత కొన్ని సంవత్సరాలుగా అంగన్‌వాడీ ఆయాగా పనిచేస్తున్న బిసి మైనార్టీ వర్గానికి చెందిన మహిళను నోటిఫికేషన్ వేయకుండా, గ్రామస్తులకు తెలియపర్చకుండా ఏకపక్షంగా అక్రమ మార్గంలో ఎంపిక చేయడాన్ని నిరసిస్తూ సోమవారం గ్రామంలో నూతనంగా ప్రారంభిస్తున్న అంగన్‌వాడీ కేంద్రంను గ్రామస్తులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఆందోళన విషయాన్ని తెలుసుకున్న స్థానిక సిడిపివో పారిజాత అంగన్‌వాడీ సెంటర్ కేంద్రానికి చేరుకున్నారు. ఎలాంటి నోటిఫికేషన్ వేయకుండా అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏలా ప్రారంభిస్తున్నారని గ్రామస్తులు సిడిపివోను నిలదీయడంతో ఆమె ప్రజలతో దురుసుగా మాట్లాడుతూ జీవో నెంబర్ కాపీని తెప్పించి మీకు చూపించి మీ ముఖం మీద కొడతాను అనే మాటలతో మా మనస్సు గాయపరిచిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. షేక్ హమీదాను వెంటనే ఆ పోస్టు నుండి తప్పించి తమ బిసి మహిళలతో ఒకరిని వెంటనే ఆ పోస్టుకు కేటాయించాలని మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అంతే కాకుండా అంగన్‌వాడీలోని పిల్లలకు ఆహారం వండే విషయంలో పక్క సెంటర్ నుండి తీసుకవచ్చి పిల్లలకు ఆహారం అందించేవారని అన్నారు. కనీసం అంగన్‌వాడీ కేంద్రానికి బోర్డు కూడా ఏర్పాటు చేయలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హామీ ఇవ్వడంతో గొడవ సద్దు మనిగింది. అనంతరం పలువురు మహిళలు నూతనంగా అంగన్‌వాడీ టీచర్‌ను ఎంపిక చేసి కేంద్రాన్ని మంజూరు చేయాలని సిడిపివోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి మీ సేవ కేటాయించాలి

ప్రజాపక్షం/చివ్వెంల: మండలంలోని బండమీది చందుపట్ల గ్రామానికి మంజూరైన మీ సేవా కేంద్రాన్ని అర్హులైన వారికి కేటాయించాలని గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం ఎపిఎం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య యువజన మండలి అధ్యక్షులు బాషిపంగు సునీల్ మాట్లాడుతూ చందుపట్ల గ్రామంలో సంఘబంధం, సమభావన సంఘంలో సభ్యురాలిగా ఉండి చదువుకుంటున్న యువతులు 200మందికిపైగా ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు గ్రామంలో ఏలాంటి నోటీసు బోర్డు పెట్టలేదని, ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలతోనే అర్హులైన వారిని నియమించాలని అధికారులను కోరారు. అనర్హులను నియమిస్తే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుద్దేటి మధుసూదన్, కోడి రవి, కెయ్యాల రాజ్ కుమార్, లక్ష్మణ్, వాసు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/ శాలిగౌరారం : ప్రభుత్వం వెంటనే మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళవెంకటేశం డిమాండ్ చేశారు. సోమవారం రోజు శాలిగౌరారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖలో చాలా కాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు, ప్రమోషన్లను సమర్థవంతంగా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే జరిపించినందుకు ప్రభుత్వానికి,విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లు లేక శుభ్రత కొరబడిందని, గ్రామపంచాయతీలు ప్రభుత్వ పాఠశాలల శుభ్రతను పట్టించుకోవటం లేదని అన్నారు. వెంటనే ప్రతి పాఠశాలకు స్కావెంజర్ ని నియమించాలని కోరారు. మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యాలయాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, జిల్లా నాయకులు పుట్ట రాములు,జిల్లా స్టడీ సర్కిల్ కమిటీ కన్వీనర్ రాగి రాకేష్ కుమార్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ రఫీ, పి.జయసాగర్ , అల్లం శంకర్, కదేరు రవికుమార్, చంద్రశేఖర్,గోవర్ధన్, రాములు, కిషోర్, మల్లేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల భవనం ఏర్పాటుకు సహకరించాలి



ప్రజాపక్షం /నార్కట్ పల్లి: చేనేత కార్మికుల ఆర్థిక బలోపేతానికి సహకరిస్తూ చేనేత వృత్తిని కాపాడాలని పద్మశాలి సంఘం నార్కట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు గర్దాస్ వెంకటేశ్వర్లు కోరారు. సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నకిరేకల్ ఎంఎల్‌ఏ వేముల వీరేశంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పద్మశాలి భవనం ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని కేటాయించి భవనం నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేయించాలని కోరారు. దీనిపై ఎంఎల్ఏ వీరేశం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య, సామల చంద్రమౌళి,నామని ప్రభాకర్, చలమల దశరథ,గంజి కేశవులు, సుంకి శ్రీను, కర్నాటి శ్రీరంగం, సంగిశెట్టి వేణు,పానకాల శివకుమార్, మిరియాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఎ వారసులకు..

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 61 సంవత్సరాలు నిండిన విఆర్‌ఏ వారసుల కుటుంబ సభ్యులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ 61 ఏళ్ల పైబడిన విఆర్‌ఏ వారసుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 3,797 మంది 61 ఏళ్లు నిండిన విఆర్ఎలు ఉన్నారని వారికి జీవో నెం.81, 85 ప్రకారం తమ వారసులకు ఉద్యోగ నియామకం కోసం గత ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు.అట్టి జీవోపై హైకోర్టు డివిజన్ రేంజ్ ఉత్తర్వులనుసారం జీవో నెం.81 పై స్టే వేయడం జరిగిందన్నారు. దీనిపై కాలయాపన చేయకుండా వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు నగేష్ కుమార్, ఎస్‌కె మహమూద్, అశోక్, సయ్యద్, విజయలక్ష్మి , నాగరాజు తదితరులున్నారు.

# కొత్త చట్టాలపై అవగాహన పోస్టర్



**ప్రజాపక్షం/సూర్యాపేట:** కొత్త చట్టాలపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుండి కొత్త చట్టాలను అమలులోకి తీసుకవచ్చిందన్నారు. వీటిని అధికారులు పటిష్టంగా అమలు చేయాలని, ఇప్పటి వరకు అమలులో ఉన్న చట్టాల స్థానంలో వీటిని అమలు చేయాలన్నారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం, భారతీయ న్యాయ సహిత కొత్త చట్టాలపై సిబ్బంది నైపుణ్యం సాధించాలన్నారు. కొత్త చట్టం అమలు అయిన తరువాతా జిల్లా వ్యాప్తంగా 170 కేసులు నమోదు అయ్యాయని తెలిపరు. చట్టాలను అతిక్రమించకుండా పౌరులు బాధ్యతగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, డిఎస్‌పి శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచీ ఇన్ స్పెక్టర్ వీరరాఘవులు, సీఐలు చలమందరాజు, రఘువీర్ రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

### శాంతిభద్రత పరిరక్షణకు పాటుపడాలి

పోలీస్ సిబ్బంది శాంతి భద్రత పరిరక్షణకు పాటు పడాలని జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సోవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా 10 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంతో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే అధికారులు పరిష్కరించి న్యాయం చేయాలని సూచించారు.

# ప్లాట్ల పేరుతో సామాన్యులకు టోకరా

### బాధితుల ఆవేదన



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** ప్లాట్ల పేరుతో సామాన్యులకు టోకరా వేసి లక్షలు వసూలు చేస్తు మోసం చేసిన సంఘటన తుర్కపల్లి మండలంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం, మల్కాపూర్ గ్రామం సర్వే నెంబర్ 90,91,92లలో ఉన్న భూమి 2014 సంవత్సరంలో బిళ్ళ యమున రెడ్డి, అనే వ్యక్తి దగ్గర మేము సుమారు వందమందిమి 120 గజాల చొప్పున ప్లాట్స్ కొనడం జరిగిందని, అట్టి ప్లాట్లను యాదగిరి గుట్ట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నామని బాధితులు తెలిపారు. కాగా అదే భూమిని మాకు తెలియకుండా రెండు సంవత్సరాల క్రితం వేరే వ్యక్తులకు యమున రెడ్డి మా భూమిని అమ్మి, మాకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. మేము కొన్న ప్లాట్లల్లో హద్దులు కడీలు నాటుకోవడం జరిగిందని, అట్టి కడీలను, హద్దులను ధ్వంసం చేసి, కొందరు వ్యక్తులు భూమిని చదును చేస్తున్నారని, మా ప్లాట్స్‌ను ఆక్రమిస్తున్నారని అధికారులు మాకు న్యాయం చేయాలని కోరారు. మా జాగలోనికి మమ్మల్నే రానివ్వటం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ మాకు న్యాయం చేయాలనీ ప్రభుత్వన్ని కోరారు. ఒకే భూమిని డబుల్ రిజిస్ట్రేషన్ పేరుతో అక్రమాలకు పాల్పడుతూ సామాన్య జనాలను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్న వారిపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి వారిని సమాజంలో ఉపేక్షించొద్దని బాధితులు విన్నవించారు. వీరిలో ఎస్.రాములు, పందరి చారి, కే.అంజయ్య, శైలజ రాణి, శ్వేత, గజానంద స్వామి, సుశాంత్, ధనరాజ్, శ్రీధర్, దశరథ, గుండమ్మ,వీరన్న, భగవాన్, కిషోర్, ప్రవీణ్, రమేష్ తదితరులు ఉన్నారు.

# ఎల్లవేళలా కస్టమర్లకు మెరుగైన సేవలు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తమ సిబ్బంది ఎల్లావేళలా అందుబాటులో ఉంటారని యూనియన్ బ్యాంక్ యాదగిరి గుట్ట బ్రాంచ్ మేనేజర్ యం.సత్తయ్య తెలిపారు. దేవస్థానం కౌంటర్‌లో పని చేసే మెరుగు బాలకృష్ణ ఇటివలే మరణించారు. వారికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ చేయించడంతో సహజ మరణం వల్ల మరణించినందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి పది లక్షల ఇన్సూరెన్స్ మంజూరీ చేయించారు. అలాగే ప్రధానమంత్రి జీవన్ సురక్ష స్కీం ద్వారా రెండు లక్షలు మంజూరి చేయించి మొత్తం 12 లక్షల చెక్‌లను మృతుని తల్లి మెరుగు పుష్పకు గురువారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఖాతాదారులందరూ ఈ ఇన్సూరెన్స్ స్కీముని ఉపయోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీం సేవింగ్స్ అకౌంట్ హోల్డర్స్‌కి ఎల్ఐసి భాగస్వామ్యంతో అందిస్తుందన్నారు. ఈ స్కీం ప్రకారం ప్రతి సేవింగ్ అకౌంట్ హోల్డర్ సంవత్సరానికి రూ.1519 చెల్లించినట్లయితే సహజ మరణానికి రూ.10 లక్షల వరకి ఇన్సూరెన్స్ ఉంటుందని వివరించారు. జివన్ సురక్ష స్కీం ద్వార 436 ప్రతి ఏడాది చేల్లిస్తే సహజ మరణంకు 2 లక్షలు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌లలో తక్కువ వడ్డీ రేటుతో అగ్రి గోల్డ్‌లోన్‌లను అందిస్తున్నామన్నారు. చేతి వృత్తుల వారికి ఆర్థిక స్వవలాంభన కోరకు రుణాలను అందిస్తున్నామన్నారు. అతి తక్కువ వడ్డీ రేటుతో గృహ రుణాలు, కారు కోనుగోలు రుణాలను త్వరతగతిన లోన్ ప్రాసేస్ చేసి అందిస్తామన్నారు. చిన్న బిజినెస్‌లు ఉన్న వారికి ముద్ర రుణాలు మహిళలకి నారీశక్తి రుణాలు కూడా ఇస్తున్నామన్నారు. ఇప్పటికే యాదగిరి గుట్ట బ్రాంచ్ ద్వారా పెద్ద మొత్తంలో ముద్ర రుణాలు అందించామన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పవన్, క్యాషియర్ సురేష్, సిబ్బంది ఇంద్రజ, సురేష్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# కెఆర్‌ఆర్ కళాశాలలో వనమహోత్సవం



**ప్రజాపక్షం/కోదాడ:** కెఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలను నాటి సామాజిక వనాలను పెంచడంతో వాతావరణ సమతూల్యత ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి మానవ మనుగడకు పాటుపడాలన్నారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించాలన్నారు. ఎన్‌సిసి ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు జి శ్రీనివాస్, జోత్స్న, ఎస్ దేవమణి, ఆర్ గురువయ్య, పి.వాసు, యాదగిరి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిల్క్ మార్క్ ఉన్న చేనేత వస్త్రాలనే విక్రయించాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** అధికృత సిల్క్ మార్క్ సర్టిఫికేషన్, సిల్క్ మార్క్ ఉన్న చేనేత వస్త్రాలని క్రయ విక్రయాలు చేయాలని సిల్క్ మార్క్ ఆర్గనైజషన్ అఫ్ ఇండియా సెంట్రల్ సిల్క్ బోర్డు, మినిస్ట్రీ అఫ్ టెక్స్ టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా అధికారులు ఎండి.అలీ (ఎఫ్ఏ),రఘు (వై పి ఎం) చేనేత వస్త్ర వినియోగదారులు వ్యాపారులను కోరారు. పోచంపల్లిలో ఆన్లైన్ ద్వారా ఇక్కత్ పట్టు చీరలను అమ్మకం కొనసాగిస్తున్న వ్యాపారస్థులకు సిల్క్ మార్క్ సర్టిఫికేషన్ మరియు సిల్క్ మార్క్ పైన అవగహన ఇచ్చి, విదిగా పట్టు చీరలు అమ్మే వ్యాపారస్థులు సిల్క్ మార్క్ తీసుకొని ప్రతి కస్టమర్‌కి సిల్క్ మార్క్ వేసి విక్రయించాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో తమకు ఎంతగానో సహకరించిన రచ్చ సురేష్, కొందరు వ్యాపారస్థులకు నూతన సిల్క్ మార్క్ సర్టిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రచ్చ సురేష్, భారత హరి శంకర్, బిట్ల చంద్రకాంత్, గంజి శివ, బడుగు శ్రీకాంత్, కర్నాటి శివ భాను, సాయి, ఆడెపు బాలసాయి, ఆడెపు సిద్దు ఆన్లైన్ వ్యాపారస్థులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

**ప్రజాపక్షం /నిడమనూరు:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు, నిడమనూరు మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ లో సోమవారం నిర్వహించిన పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం,ప్రభుత్వ రంగ సంస్థలను దారా దత్తం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బిఎస్ఎన్ఎల్,ఎల్ఐసి, బొగ్గు,రైల్వేలను ప్రైవేట్ పరం చేస్తూ ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుంటుందని ఆరోపించారు.అంతకుముందు పార్టీ జెండాను సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి ఆవిష్కరించి సమావేశాన్ని ప్రారంభించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ,మరి శంకర్,మండల కార్యదర్శిలు కందుకూరి కోటేష్,దైద శ్రీను,దుబ్బ రామచంద్రయ్య, ఆకారపు నరేష్, దైద జానకమ్మ,ఎస్‌కె బషీర్, కోమండ్ల గురవయ్య,నల్లబోతు సోమయ్య,దంతాల నాగార్జున,కుంచెం శేఖర్,మణికంఠ చంద్రశేఖర్,కోదండ చరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాలు పంపిణీ

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మండలంలోని బాదలాపురం గ్రామానికి చెందిన హరితేజగౌడ్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాధమికొన్నత పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బసవయ్యగౌడ్, నాయకులు బొంగరాల కుమార్, అశోక్, శైలజ, ప్రిన్సిపాల్ సత్యవతి, సునీత, అవిరెండ్ల రాణి తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను శిక్షించాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన సీఐ, కానిస్టేబుల్‌లను కఠినంగా శిక్షించాలని మాలమహానాడు మండల ఉపాధ్యక్షులు గంట సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ అధికారికే కులం పేరుతో ఇబ్బందులు పెడుతుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అగ్రకుల పోలీస్ అధికారి జితేందర్ రెడ్డి, కానిస్టేబుల్‌లపై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గంట యాకూబ్, మద్దెల ప్రభుదాస్, గంట సాలమన్, బైరి ప్రకాష్ పాల్గొన్నారు.